ప్రజల మాట ప్రగతి బాట

వేములవాడ నియోజకవర్గం

# గులాబీ గూటిలో చేరికల జోరు

- బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు, యువకులు, కుల సంఘాల నేతలు
- గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన వేములవాడ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు



చందుర్తి: చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన జోగాపూర్ యువకులు

చందుర్తి/ వేములవాడ, నవంబర్ 2: చందుర్తి మండలం జోగాపూర్‌కు చెందిన బీజేపీ నాయకుడు బిళ్ల నరేశ్‌తో పాటు 50 మంది యువకులు వేములవాడ బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. గురువారం వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, సర్పంచ్ మ్యాకల పరశురాములు, గ్రామాధ్యక్షుడు గొల్లపల్లి పరశురాముల ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వీరికి లక్ష్మీనరసింహారావు గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. చల్మెడ గెలుపునకు కృషి చేస్తామని నరేశ్ పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి మారుపాక సతీశ్, గ్రామాధ్యక్షుడు గొల్లపల్లి ప్రశాంత్, గొంటి మనోజ్, అమరబండ జలేందర్, పెద్దిగారి మహేశ్, చక్రాల జలేందర్, మనోజ్, ప్రశాంత్, రమేశ్, గడ్డం రమేశ్ ఉన్నారు.

### చల్మెడను కలిసిన మాల సంఘం నాయకులు

వేములవాడ రూరల్, నవంబర్ 2 : మారుపాక మాల సంఘం నాయకులు గురువారం వేములవాడ బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కుల సంఘం భవన నిర్మాణం నిధుల కొరతతో నిలిచిపోయిందని, భవన నిర్మాణం పూర్తయ్యేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేయగా చల్మెడ సానుకూలంగా స్పందించారు. ఇక్కడ జడ్పీటీసీ మ్యాకల రవి, సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు, వైస్ ఎంపీపీ ఆర్‌సీ రావు, నాయకుడు బూర బాబు తదితరులు ఉన్నారు.

కోనరావుపేట, నవంబర్ 2: నిజామాబాద్‌కు చెందిన కుల సంఘాల నేతలు వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో గురువారం బీఆర్‌ఎస్‌లో చేరారు. గ్రామానికి చెందిన యాదవ సంఘం అధ్యక్షుడు లంబ మల్లయ్య, గోసంగి సంఘం అధ్యక్షుడు సనుగుల తిరుపతి, కురుమ సంఘం అధ్యక్షుడు దాప పరశురాములు, బర్మ మహేశ్‌తో పాటు 60 మంది కుల సంఘాల సభ్యులకు చల్మెడ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

### చల్మెడతో మాచాపూర్ యాదవ సంఘ సభ్యులు

మేడిపల్లి, నవంబర్ 2: మాచాపూర్ గ్రామానికి చెందిన యాదవ కుల సంఘ సభ్యులు వేములవాడలో బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. నరసింహారావు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ పార్టీకే తమ మద్దతని ప్రకటించారు. బీఆర్‌ఎస్ గెలుపునకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ కుందూరి బాలరాజు, వెంకట్రావుపేట మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్‌కుమార్, నాయకులు ఎండీ రఫీ, యాదవ కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





వేములవాడ రూరల్: చల్మెడ లక్ష్మీనరసింహారావుతో మారుపాక మాల సంఘం నాయకులు,

## ఎన్ని డ్రామాలు చేసినా.. కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మరు

- ఫ్లెక్సీలు చింపే సంస్కారం మాది కాదు
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- 10, 15 వార్డుల్లో ప్రచారం

వేములవాడ రూరల్, నవంబర్ 2 : ఎన్ని డ్రామాలు చేసినా కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని బీఆర్‌ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు పేర్కొన్నారు. గురువారం రాత్రి వేములవాడ పట్టణంలోని 15, 10 వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్లెక్సీలు చింపిన విషయంతో సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, తనకు గాని తమ పార్టీకి గాని అంతస్థాయికి దిగజారిపోయే అవసరం లేదన్నారు. ఉద్యమ సమయంలోనే గాంధీ మార్గంలో తెలంగాణ తెచ్చుకున్నామని గుర్తుచేశారు. సంక్షేమ పథకాలను సక్రమంగా అందించే బీఆర్‌ఎస్ వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నారు. శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అవతలి వ్యక్తి ఎలాంటి ఆశతో వస్తున్నాడో ప్రజలు గమనించి ఓటు వేయాలన్నారు. కారు గుర్తు పై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించి, మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, పట్టణాధ్యక్షుడు పుల్కం రాజు, కౌన్సిలర్ రామచంద్రం, నాయకులు నర్సయ్య, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు అజయ్, శేఖర్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## చల్మెడకు మద్దతుగా తీర్మానాలు..

- బీఆర్‌ఎస్‌ను ఆదరించండి
- కారు గుర్తుకు ఓటేయండి
- బీఆర్‌ఎస్ నాయకుల విజ్ఞప్తి



భూషణరావుపేటలో లోక బాపురెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌కు మద్దతుగా ఏకగీవ్ర తీర్మానం చేస్తున్న పద్మశాలీ సంఘ సభ్యులు

కథలాపూర్, నవంబర్ 2: కథలాపూర్ మండలంలోని గ్రామాల్లో కుల సంఘాలు బీఆర్‌ఎస్‌కు మద్దతుగా తీర్మానం చేస్తున్నాయి. భూషణరావుపేటలో పద్మశాలీ, సిరికొండలో రజక, దుంపేటలో ముదిరాజ్ సంఘాల సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. భూషణరావుపేటలో అంబేద్కర్ మాదిగ సంఘం సభ్యులు బీఆర్‌ఎస్‌కు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా లోక బాపురెడ్డి మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నదని, అందరూ ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి వేములవాడ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, నాయకులు కొండ ఆంజనేయులు, కొత్తపెల్లి శ్రీనివాస్, బొప్పరాతి రామకృష్ణ, ముస్కు శ్రీనివాస్, పుర్కుటపు గంగారెడ్డి, వంగరి రాజు, పుర్కుటపు సంతోష్‌రెడ్డి, తీట్ల శంకర్, వర్ధినేని నాగేశ్వర్‌రావు, మిర్యాల వెంకటేశ్వర్‌రావు, చుక్క దేవరాజం, బత్తుల నరేశ్, నాంపెల్లి లింబాద్రి, దొప్పల జలేంధర్, ముదాం రవి, ఎండీ రఫీ, ఆకుల నర్సయ్య, ముంజ నవీన్, స్వప్న పాల్గొన్నారు.

కథలాపూర్, నవంబర్ 2: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ మహిళలు గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. చల్మెడకు మద్దతుగా మహిళలు ఇంటింటా కరపత్రాలు, మ్యానిఫెస్టో పత్రాలను పంచుతూ ఓట్లు అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటు వేసి చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కల్లెడ పావని, పల్లకొండ శాంత, సుమలత, భాగ్య, లక్ష్మి, గంగు, ప్రగతి తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటా ప్రచారంలో బీఆర్‌ఎస్ పార్టీ మహిళలు

### చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలి



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జడ్పీ ఉపాధ్యక్షుడు, ఎంపీపీ

మేడిపల్లి, నవంబర్ 2: పోరుమల్ల గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని జడ్పీ ఉపాధ్యక్షుడు హరిచరణ్‌రావు, ఎంపీపీ దోనకంటి ఉమాదేవి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఈర్నాల సంపత్‌కుమార్, బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు సల్లూరి నారాయణగౌడ్, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు మిట్టపెల్లి భూమారెడ్డి, మాజీ సర్పంచ్ తోకల రవీందర్, బీఆర్‌ఎస్ మైనార్టీ మండలాధ్యక్షుడు మహ్మద్ అజీమొద్దీన్, ఏఎంసీ డైరెక్టర్ తిరుపతి, నాయకులు దోనకంటి రాజరత్నాకర్‌రావు, దోనకంటి వంశీరావు, జంబుక సాయి, మధు, రాజేందర్, గడ్డం జలంధర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పనులపై గ్రామ సభ

రుద్రంగి, నవంబర్ 2: మండల కేంద్రంలో కార్యదర్శి రాందాస్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనుల ప్రణాళికలపై గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి రాందాస్ మాట్లాడుతూ 2024–25 సంవత్సరంలో జరిగే ఉపాధి హామీ పనుల ప్రణాళికలపై చర్చించామన్నారు. ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న వారందరికీ 100 రోజుల పని దినాలు కల్పిస్తామన్నారు. జాబ్ కార్డు లేనివారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉపాధి సిబ్బంది, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### సభను విజయవంతం చేయాలి

మేడిపల్లి, నవంబర్ 2: కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఈ నెల 4న నిర్వహించనున్న తెలంగాణ ప్రజా గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం భీమారం మండలాధ్యక్షుడు బంగారు దీపక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘ వ్యవస్థాపకుడు గజ్జల కాంతన్న, జగిత్యాల జిల్లా తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షుడు కొంగర పవన్‌బాబు ఆదేశాల మేరకు భీమారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం తెలంగాణ ప్రజా గర్జన బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పల్లి అర్జున్, నాయకులు చెక్కపెల్లి రఘు, ఉత్కం శంకర్‌గౌడ్, నల్ల గణేశ్, అరికెళ్ల తిరుమల్, నర్సయ్య, ఎండీ రాజబోస్, అంజయ్య, పవన్, లింగన్న పీటర్, రాములు, బన్నీ, బాబ్లు, శంకర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

### పాఠశాలలో వైద్య శిబిరం

మేడిపల్లి, నవంబర్ 2: కొండాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మేడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులను డాక్టర్ ప్రవీణ్‌చంద్ర పరీక్షించి అవసరమైనవారికి మందులు అందజేశారు. విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలను వివరించారు. అనంతరం వైద్య సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ మహేశ్, సూపర్‌వైజర్ పోచమ్మ, ఏఎన్‌ఎం సత్యవతి, ల్యాబ్ టెక్నీషియన్ విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు సత్తర్ ఖలీద్, ఉపాధ్యాయులు మల్హాల్‌రావు, సుధాకర్, చంద్రప్రకాశ్, నర్సయ్య, రాజేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

కథలాపూర్, నవంబర్ 2: కథలాపూర్ మోడల్‌స్కూల్ విద్యార్థులు నూతన్‌కుమార్, ఉదయ్‌కిరణ్ రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తాటికొండ నరేశ్ గురువారం తెలిపారు. 67వ ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్‌లో జరిగిన పోటీల్లో ఖోఖో పోటీల్లో నూతన్‌కుమార్, వాలీబాల్‌లో ఉదయ్‌కిరణ్ ప్రతిభ చాటారన్నారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ నరేశ్, పీఈటీ రవీందర్, ఉపాధ్యాయులు అభినందించారు.

### రైతులు మద్దతు ధర పొందాలి

కోనరావుపేట, నవంబర్ 2: రైతులు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని సీఈవో కేశవులు సూచించారు. గురువారం కోనరావుపేట సింగిల్ విండో ఆధ్వర్యంలో కనగర్తి, నిజామాబాద్, బావుసాయిపేట, గోవిందరావుపేట తండా, కొండాపూర్, వెంకట్రావుపేట, కోనరావుపేట, శివంగాళపల్లి, ఎగ్లాస్పూర్, నిమ్మపల్లిలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిధాన్యం ఏ గ్రేడ్ రకానికి రూ.2203 మద్దతు ధర ఉందని చెప్పారు. ఇక్కడ రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, నాయకులు అనుపాటి బాపురెడ్డి, రాజురెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.